www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 4 జూన్ 2024

5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

వ్యాపారులు సహకరించాలి : డిఎస్‌పి

ప్రజాశక్తి-అమలాపురం

సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా వ్యాపారులు తమకు పూర్తిగా సహకరించాలని అమలాపురం డిఎస్‌పి ఎం.మహేశ్వరరావు కోరారు. అమలాపురం పట్టణంలో మంగళవారం సెలవు కావడంతో దాదాపు 90 శాతం షాపులు మూసివేస్తారని, శాంతి భద్రతల దృష్ట్యా మిగిలిన షాపు యజమానులు కూడా షాపులు మూసివేసి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కాఫీ హోటల్స్, భోజనం హోటల్స్ పనిచేస్తాయని సాయంత్రం పూర్తిగా మూసివేయాలని డిఎస్‌పి సూచించారు. పట్టణం అంతా పూర్తిగా పోలీస్ గుప్పిట్లో ఉంటుందని, చిన్న సంఘటన జరిగినా చర్యలు కఠినంగా ఉంటాయని, ముందు జాగ్రత్త కోసం తప్ప వ్యాపారులను, ప్రజలను ఇబ్బంది పెట్టాలన్నది తమ అభిమతం కాదన్నారు. రెండు వ్యాపార ఛాంబర్లు తమకు పూర్తిగా సహకరించాలని డిఎస్‌పి మహేశ్వరరావు కోరారు.

నేడే ప్రజా తీర్పు విడుదల

- కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి
- కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు
- జిల్లాలో 144 సెక్షన్ అమలు

ప్రజాశక్తి-అమలాపురం, ముమ్మిడివరం

ఇవిఎంలలో ఓట్ల లెక్కింపునకు సంబంధించి, ఇవిఎంల పనితీరుపై కౌంటింగ్ సూపరింటెండెంట్, సహాయకులకు పూర్తి అవగాహన ఉండాలని కౌంటింగ్ పరిశీలకుడు కైలాస బుండేల సూచించారు. సోమవారం మండపేట అసెంబ్లీ నియోజకవర్గ పార్లమెంట్ సెగ్మెంట్‌కు సంబంధించిన మైక్రో అబ్జర్వర్లు కౌంటింగ్ సూపర్వైజర్లు కౌంటింగ్ సహాయకులకు స్థానిక కలెక్టరేట్ గోదావరి భవన్‌లో ఇవిఎంల పనితీరు సాంకేతిక సమస్యలను అధిగమించే విధానం గురించి క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లెక్కింపు ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో పూర్తి చేసేందుకు అన్ని ఏర్పాట్లతో సర్వ సన్నద్ధం చేశారన్నారు. ఇవిఎం కౌంటింగ్, పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్‌కు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారని తెలిపారు. కౌంటింగ్ సూపర్‌వైజర్లు కౌంటింగ్ అసిస్టెంట్లు, సూక్ష్మ పరిశీలకులు ఇసిఐ మార్గదర్శకాల ప్రకారం నడుచుకోవాలని సూచించారు. ఉదయం 6 గంటలకే కౌంటింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. తొలుత ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్, సర్వీస్ ఓట్ల లెక్కింపును ప్రారంభించి అనంతరంఉదయం 8.30 గంటలకు పార్లమెంట్, అసెంబ్లీ ఇవిఎంల కౌంటింగ్ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. కచ్చితమైన ప్రణాళికతో మొత్తం ఓట్ల లెక్కింపు ప్రక్రియను ఫారం-21సి డిక్లరేషన్ వంటి వాటితో సహ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. మండపేట రిటర్నింగ్ అధికారి డివిఎస్ ఎల్లారావు మాట్లాడుతూ అభ్యర్థులు, ఎన్నికల ఏజెంట్లు, మీడియా ప్రతినిధులకు ప్రత్యేక ఎంట్రీ పాయింట్ ఉంటుందన్నారు. కౌంటింగ్ స్టాఫ్, కౌంటింగ్ ఏజెంట్లు తదితరుల ఫోన్లకు అనుమతి లేనందున వారి ఫోన్లను భద్రపరిచేందుకు ప్రత్యేక కలెక్షన్ పాయింట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వైద్య శిబిరం సిబ్బందికి ఏజెంట్లకు కనీస వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓట్ల లెక్కింపును వేగంతో కచ్చితత్వంతో నిర్వహించి. రౌండ్ల వారీగా ఫలితాలు వెల్లడించనున్నారన్నారు. ఇవిఎంలలో నమోదైన ఓట్ల లెక్కింపు సందర్భంగా సమస్యలు వస్తే తక్షణం సరిదిద్దేందుకు బెల్ ఇంజినీర్స్ అందుబా టులో ఉంటారన్నారు. ఎక్కడా ఎలాంటి గందరగోళానికి తావు లేకుండా సూచిక బోర్డుల ఏర్పాట్లు, గుర్తింపు కార్డుల జారీ, అంతరాయం లేని విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జూన్ 4న చేపట్టనున్న ఓట్ల లెక్కింపునకు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ను నిర్వహించేందుకు అన్ని చర్యలూ తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు, కౌంటింగ్ సూపరింటెండెంట్ సహాయకులు పాల్గొన్నారు.

శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రానికి చేరుకున్న సిబ్బంది

ఓట్ల లెక్కింపు దృష్ట్యా ట్రాఫిక్ మళ్లింపు ముమ్మిడివరం

జిల్లాలోని చెయ్యేరు శ్రీనివాస ఇంజినీరింగ్ కళాశాలలోలో ఓట్ల లెక్కింపు నేపథ్యంలో మంగళవారం ఉదయం 4.30 గంటల నుంచి ట్రాఫిక్ మళ్ళించినట్టు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హిమాన్సు శుక్లా తెలిపారు. కాకినాడ వైపు నుంచి అమలాపురం వైపు వెళ్లే బైకులు, ఆటోలు, కార్లను ముమ్మిడివరం కొండాలమ్మ చింత నుంచి బైపాస్ మీదుగా ముక్తేశ్వరం మీదుగా అమలాపురం రావాలని, అమలాపురం వైపు నుంచి కాకినాడ వెళ్లే వాహనాలు బైకులు, ఆటోలు, కార్లు, అనాతవరం, మాగం, క్రాపచింతలపూడి మీదుగా బైపాస్ రోడ్ కొండాలమ్మ చింత మీదుగా వెళ్లే విధంగా మళ్లించినట్టు తెలిపారు. ముమ్మిడివరం పరిసర ప్రాతాల్లోని వాహనదారులు చెయ్యేరు అడ్డపుంత మీదుగా మహిపాల చెరువు మీదుగా అమలాపురం వెళ్ళే విధంగా అనాతవరం, చెయ్యేరు వాహనదారులు మహిపాల చెరువు, పోతుకుర్రు, క్రాప, కొండాలమ్మ చింత బైపాస్ మీదుగా కాకినాడ వెళ్లే విధంగా ట్రాఫిక్ మళ్లించామని తెలిపారు. కాకినాడ నుంచి అమలాపురం వైపున, అమలాపురం నుండి కాకినాడ వైపు వెళ్లేందుకు ఎటువంటి భారీ వాహనాలకు అనుమతి లేదని తెలిపారు. కాకినాడ వైపు నుంచి వచ్చే భారీ వాహనాలు అన్నంపల్లి టోల్ గేట్ వద్ద, అమలాపురం వైపు నుంచి కాకినాడ వైపు వెళ్లే భారీ వాహనాలు భట్నవిల్లి, జంక్షన్ వద్ద ఉదయం 04.30 గంటల నుండి కౌంటింగ్ అయ్యేవరకు నిలిపి వేస్తారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయవద్దని సూచించారు. కౌంటింగ్ కేంద్రం సమీపంలో కౌంటింగ్ ఏజెంట్లు, కౌంటింగ్ సిబ్బందికి వేర్వేరుగా వాహనాల పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. కౌంటింగ్ కేంద్రం లోపలకు మొబైల్ ఫోన్లు అనుమతించరని చెప్పారు. జిల్లాలో 144 సెక్షన్ కింద నిషేధాజ్ఞలు అమల్లో ఉన్నాయని, ప్రజలందరూ గమనించి సహకరించాల్సిందిగా కోరారు.

అతలాకుతలం

- వృథాగా పోతున్న సాగునీరు
- ఎన్నాళ్లిలా అని రైతుల ఆవేదన
- పట్టించుకోని అధికారులు

తూట్లు పడిన చొప్పెల్ల లాకుల తలుపులు

ప్రజాశక్తి -ఆలమూరు

రైతులను ఖరీఫ్ సాగుకు సిద్ధం కావాలని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికార యంత్రాంగం ఆదేశాల మేరకు అవగాహన సదస్సులు ఎక్కడికక్కడ నిర్వహిస్తున్నారు. గడిచిన పదేళ్లుగా నీటి పారుదల శాఖ అధికారులు విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తున్నారు. దీనిపై పలువురు రైతులు తమ ఆవేదనను అధికారులకు తెలియపరచిన పట్టించుకున్న దాఖలాలు లేవు. వివరాల్లోనికి వెళితే ఆలమూరు మండలంలోని చొప్పెల్ల వద్ద ప్రధాన కాలువ మీద లాకులను బ్రిటిష్ హయాంలో నిర్మించారు. అవి ఇప్పటివరకు తమ శక్తికి మించి పని చేస్తూ వచ్చాయి. ఇప్పుడు వాటి తలుపులు శిథిలావస్థకు చేరుకున్నాయి. సాగునీరు వృథాగా పోతున్నా యంత్రాంగం పట్టించుకున్న దాఖలాలు లేవు. పంట కాలువలకు నీరు అందించేందుకు లాకుల వద్ద నియంత్రణ చేయడానికి అవి పనికి వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. ప్రధాన కాలువ పూడిక తీతలు దశాబ్ద కాలం క్రితం తీశారు. అప్పటినుంచి ఇప్పటివరకు ప్రధాన కాలువను శుభ్రం చేయకపోవడంతో ఈదురు గాలులకు అక్కడక్కడ పడిన చెట్లు, విరిగిపడిన కొమ్మలు ఎక్కడ చూసినా కనిపిస్తున్నాయి. ఇటీవల కాలంలో వివిధ గ్రామాల పరిధిలో కాలువలోకి వస్తున్న డ్రైన్ల ద్వారా వచ్చే చెత్తలతో కాలువ నిండి జాతీయ రహదారిపై వెళ తుంటే ప్రయాణికులకు దుర్గంధం వెదజల్లుతోంది. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని రైతాంగం కోరుతోంది. లేని పక్షంలో ఈ చెత్త పంట కాలువల ద్వారా చేలల్లోకి కొట్టుకుని వచ్చి పంటలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు వాపోతున్నారు. ఇంతలా ఉంటే సంబంధిత అధికారులు కనీసం పర్యవేక్షణ కూడా చేయకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఇకనైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని తగు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

మూలస్థానం వద్ద చెత్తతో నిండుతున్న ప్రధాన కాలువ

మరమ్మతులు చేపడతాం

చొప్పెల్ల లాకుల తలుపులు శిథిలావస్థకు చేరిన మాట వాస్తవమే. పరిస్థితిని ఉన్నత అధికారులకు తెలియపరచి రూ.10 లక్షలు ఎస్టిమేషన్ వేసి ప్రతులను అనుమతుల కోసం పంపించాం. వచ్చిన వెంటనే లాకులకు మరమ్మత్తు పనులు చేపడతాం. ప్రధాన కాలువ పరిస్థితిని పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిస్తాం. వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటాం.

- కె.సుబ్బారావు, త్రిమూర్తులు
ఇరిగేషన్ ఎఇలు

ఉత్సాహంగా సైంటిఫిక్ మ్యాజిక్

ప్రజాశక్తి-అమలాపురం

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక సూర్యనగర్ శ్రీగోపాల కష్ణ గోఖలే ప్రాథమిక పాఠశాలలో సోమవారం బాలల వేసవి వినోద కేంద్రంలో 3వ రోజు కార్యక్రమం ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ జిల్లా అధ్యక్షుడు కె.సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సైంటిఫిక్ మెజీషియన్ కాటూరు నాగేశ్వరరావు ప్రదర్శన ఇచ్చారు. మ్యాజిక్ వెనుక మంత్రాలు, మాయలు, మహత్యాలు ఉండవని, ప్రతి మ్యాజిక్ వెనుక సైన్స్ ఉంటుందని చెప్పారు. బాణామతి, చెరుపులు ఉన్నాయని వాటి నుండి ప్రజలను రక్షిస్తామని కొంతమంది దోపిడీ చేస్తుంటారన్నారు. ముఖ్యంగా విద్యార్థులు అవి అన్నీ భూటకాలని అవగాహన పొందాలన్నారు. గుడ్డ నుండి పుష్పగుచ్చాలు తీయడం, పేపర్‌ను రూపాయిల నోటుగా మార్చడం, అరచేతిలో కర్పూరం వెలిగించడం మొదలగు ఇంద్రజాల అంశాలను ప్రదర్శించారు. మేజిక్ ట్రిక్స్ వెనుక ఉన్న సైన్స్‌పై అవగాహన కల్పించారు.

నాగేశ్వరరావును సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

అనంతరం మెజీషియన్ కె.నాగేశ్వరరావును సత్కరించి, జన విజ్ఞాన వేదిక జ్ఞాపికను అందించారు. ఈ సన్మాన కార్యక్రమంలో మామిడిశెట్టి వెంకటేశ్వరరావు, ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అధ్యక్ష కార్యదర్శులు కె.సత్యనారాయణ, గోపాల కృష్ణ, జెవివి ఆడిట్ కమిటీ జిల్లా కన్వీనర్ బిఎన్ వెంకటేశ్వరరావు, బిఎస్ఆర్.ప్రసాద్, పాఠశాల హెచ్ఎం ఎన్.గంగరాజు, ఎస్.శ్రీనివాసరావు, జి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఓట్ల లెక్కింపు కేంద్రానికి చేరుకున్న సిబ్బంది

ప్రజాశక్తి-ముమ్మిడివరం

సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు (ఓటింగ్) కేంద్రానికి సిబ్బంది సోమవారం చేరుకున్నారు. ముమ్మిడివరం నియోజకవర్గ పరిధిలోని కాట్రేనికొన మండలం చెయ్యేరు శ్రీనివాస ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు (కౌంటింగ్) కేంద్రంలో అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని రాజోలు, పి.గన్నవరం, కొత్తపేట, అమలాపురం, ముమ్మిడివరం, రామచంద్రాపురం, మండపేట నియోజకవర్గాలకు సంబంధించి ఆయా నియోజకవర్గాల ఆర్ఒల ఆధ్వర్యాన సిబ్బంది ఓట్ల లెక్కింపు (కౌంటింగ్) కేంద్రాలకు చేరుకున్నారు. పోలీసులు తనిఖీలు నిర్వహించి ప్రవేశ ద్వారం గుండా వారిని లోనికి అనుమతించారు. అక్కడ ఓట్ల లెక్కింపు (కౌంటింగ్) ప్రక్రియలో తీసుకోవలసిన జాగ్రత్తలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు.

7వ తేదీ వరకూ పల్లాలమ్మ జాతర

ప్రజాశక్తి -మామిడికుదురు

మొగలికుదురు గ్రామ దేవత పల్లాలమ్మ జాతర ఉత్సవాలు సోమవారం నుంచి శుక్రవారం వరకు ఐదు రోజులపాటు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లూ చేసినట్లు నిర్వహక కమిటీ తెలిపింది. సోమవారం రాత్రి గరగ నృత్యాలు, తీన్మార్ వాయిద్యాలతో జాతర ఉత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఐదవ తేదీ బుధవారం అమ్మవారికి నైవేద్యాలు సమర్పిస్తారని, అదే రోజు సిరిబొమ్మతీర్థం జరుగుతుందన్నారు ఏడవ తేదీ శుక్రవారం అన్నదానంతో కార్యక్రమం ముగుస్తుందన్నారు.

ఓట్ల లెక్కింపునకు సర్వం సన్నద్ధం

ప్రజాశక్తి-అమలాపురం

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జిల్లాలో నేడు ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో పూర్తి చేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లూ చేశారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా సరైన ప్రణాళికతో ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహిస్తామని ఓట్ల లెక్కింపునకు సంబంధించిన అంశాలపై కౌంటింగ్ ఏజెంట్లు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి హిమాన్సు శుక్లా సూచించారు. కాట్రేనికోన మండలం చేయ్యేరు ఇంజినీరింగ్ కళాశాలల్లోని కౌంటింగ్ కేంద్రాల్లో ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. అధికారులు, సిబ్బంది, కౌంటింగ్ ఏజెంట్లు ఉదయం 6 గంటలకల్లా రిపోర్ట్ చేయాలని సూచించారు. కౌంటింగ్ హాల్లో అధికారులకు కౌంటింగ్ ఏజెంట్లు పూర్తిగా సహకరించి అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో ఓట్ల లెక్కింపు జరిపేందుకు తోడ్పాటునందించాలన్నారు. ఏజెంట్లు కౌంటింగ్ హాల్లో సత్ప్రవర్తనతో మెలగాలని, గోప్యత, క్రమశిక్షణ పాటించాలన్నారు. ఇవిఎం కౌంటింగ్, పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్‌కు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారని, కౌంటింగ్ సూపర్‌వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, సూక్ష్మ పరిశీలకులు ఎన్నికల కమిషనర్ మార్గదర్శకాల ప్రకారం నడుచుకోవాలని అధికారులు సూచించారు. తొలుత ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ సర్వీస్ ఓట్ల లెక్కింపును ప్రారంభించి తదుపరి ఉదయం 8.30 గంటలకు పార్లమెంటు, అసెంబ్లీ ఇవిఎంల కౌంటింగ్ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.

ఓట్ల లెక్కింపునకు సంబంధించి కౌంటింగ్ హాల్లో ప్రతి నియోజకవర్గానికి టేబుళ్లు ఏర్పాటు చేశామన్నారు. పోస్టల్ బ్యాలెట్ల, సర్వీస్ ఓటర్ల లెక్కింపు కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టి ప్రతి నియోజకవర్గానికి పోస్టల్ బ్యాలెట్ కోసం ఒక టేబుల్, సర్వీస్ ఓటర్ల కోసం మరొక టేబుల్ కేటాయించినట్లు చెప్పారు. జిల్లా పరిధిలో ఏడు నియోజక వర్గాల ఓట్ల లెక్కింపు కోసం 88 కౌంటింగ్ టేబుళ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పార్లమెంట్ నియోజకవర్గానికి 82 టేబుళ్ల ఏర్పాటు చేశామని తెలిపారు.

కచ్చితమైన ప్రణాళికతో మొత్తం ఓట్ల లెక్కింపు ప్రక్రియను పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. అభ్యర్థులు, ఎన్నికల ఏజెంట్లు, మీడియా ప్రతినిధులకు ప్రత్యేక ఎంట్రీ పాయింట్ ఉంటుందన్నారు. ఓట్ల లెక్కింపును వేగంతో కచ్చితత్వంతో నిర్వహించి రౌండ్ల వారీగా ఫలితాలు వెల్లడించనున్నారని తెలిపారు. ఎలాంటి గందరగోళానికి తావు లేకుండా సూచిక బోర్డుల ఏర్పాట్లు, గుర్తింపు కార్డుల జారీ, అంతరాయం లేని విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

లలిత కళా వేడుకల కరపత్రం విడుదల

ప్రజాశక్తి-ఐ.పోలవరం

ప్రముఖ సామాజికవేత్త, శాస్త్రీయ మానవవాద సాంస్కృతిక సారథి డాక్టర్ పులెపు వెంకటేశ్వరరావు 71వ పుట్టిన రోజు వేడుకల సందర్భంగా ఈ నెల 4వ తేదీ నుండి 7వ తేదీ వరకు లలిత కళా వేడుకలను ఐ.పోలవరం హైస్కూలు సెంటర్‌లో నిర్వహించనున్నామని నిర్వాహకులు తెలిపారు. దీనికి సంబంధించి కరపత్రాలను సోమవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమాలలో భాగంగా కవి సమ్మేళనం, గాన విభావరి, ప్రముఖుల సందేశాలు, అవార్డుల ప్రదానం, ఆత్మీయ సత్కారాలు ఉంటాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఎస్ఎన్.మూర్తి, ఆకొండి శ్రీనివాస్, జె.శ్రీనివాస్, కె.మహేష్, జి.కిరణ్ కుమార్, ప్రత్తి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం విడుదల చేస్తున్న నిర్వాహకులు

కవ్వింపులకు పాల్పడితే కఠిన చర్యలు

ప్రజాశక్తి - ఆలమూరు

ఎన్నికల ఓట్లు లెక్కింపు తర్వాత సోషల్ మీడియా వేదికగా కవ్వింపు చర్యలకు పాల్పడి సమాజంలో అశాంతి సృష్టించినా, వ్యక్తిగత దూషణలకు పోయినా, ఉద్రిక్తలు సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కొత్తపేట డిఎస్‌పి కె.వెంకటరమణ హెచ్చరించారు. మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్ వద్ద ఆయన సిఐ రామకుమార్‌తో కలసి రౌడీ షీటర్లకు సోమవారం అవగాహన కల్పించారు. పోస్టులు ఎవరి ప్రోద్భలంతో పెడుతున్నారో విచారణ చేస్తామని, అలాంటివారిని ఉపేక్షించబోమని హెచ్చరించారు. అలాంటి పోస్టులను, ఫోటోలను, వీడియోలను వాట్సాప్ స్టేటస్‌గా పెట్టుకోవడం, షేర్ చేయడం నిషిద్ధమన్నారు. గ్రూప్ అడ్మిన్‌లు కూడా అటువంటి వాటిని ప్రోత్సహించకూడదని తెలిపారు. సోషల్ మీడియా పోస్టులపై పోలీస్ శాఖ నిరంతర నిఘా ఉంటుందని తెలిపారు. పోలీసుల హెచ్చరికలను లెక్కచేయకుండా ఎటువంటి కార్యకలాపాలకు పాల్పడినా వారిపై ఐటి యాక్ట్‌పై కేసులు నమోదు చేయడంతో పాటు రౌడీషీట్లు ఓపెన్ చేసి, పిడి యాక్ట్ ప్రయోగించడం వంటి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

కార్టూ'నిజం'



కౌంటింగ్ కేంద్రం వద్ద భారీ భద్రత

ప్రజాశక్తి-అమలాపురం

ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ ప్రక్రియ సజావుగా నిర్వ హించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి హిమాన్సు శుక్లా తెలిపారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అను గుణంగా పటిష్టమైన భద్రత చర్యల నడుమ ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతుందన్నారు. కౌంటింగ్ ఏజెంట్లు, గుర్తింపు కార్డులు, ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో ప్రవేశం, నిష్క్రమణ ప్రణాళిక అమలు, సైన్ బోర్డులు ఏర్పాటు చేశామన్నారు. ఓట్ల లెక్కింపు భద్రతా ఏర్పాట్లపై ఎన్నిక కమిషన్ ఇప్పటికే మార్గదర్శకాలు విడుదల చేసిందన్నారు. ఇవిఎంలు ఉంచిన స్ట్రాంగ్ రూమ్ భవనాల ప్రవేశ ద్వారం నుంచి కౌంటింగ్ హాళ్ల వరకూ ఉన్న ప్రదేశాన్ని ఒక అంచెగా పరిగణిస్తారన్నారు. ఇక్కడ తగినంత మంది రాష్ట్ర సాయుధ పోలీసులు ఉంటారన్నారు. ఆడియో, వీడియో రికార్డు చేయగల మొబైల్ ఫోన్లు, ఐ ప్యాడ్లు, ల్యాప్టాప్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరిక రాలను లోపలకు ఎట్టి పరిస్థితులలోనూ అనుమతించరని తెలిపారు. కౌంటింగ్ ఏజెంట్లు 17సి నకలు, పెన్సిల్, తెల్లకాగితాలు మాత్రమే తీసుకుని వెళ్లవచ్చన్నారు. కౌంటింగ్ కేంద్రం ద్వారం నుంచి మరో అంచె భద్రత ప్రారంభ మవుతుందని. ఆక్కడ సిఆర్‌పిఎఫ్ సిబ్బంది ఉంటారన్నారు. రిటర్నింగ్ అధికారి పిలిస్తే తప్ప ఎవరూ కౌంటింగ్ హాల్లోకి ప్రవేశించరాదన్నారు. ఏజెంట్లు తమకు కేటాయించిన టేబుల్ వద్ద మాత్రమే కూర్చోవాలని. కౌంటింగ్ హాల్ అంతా తిరిగేందుకు అనుమతిలేదన్నారు. లెక్కింపు విధులకు నియమించిన సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కౌంటింగ్ కేంద్రానికి 200 మీటర్లు బయట వాహనాలను తనిఖీ చేసి పంపాలని, 100 మీటర్ల దూరంలో అభ్యర్థులు, ఏజెంట్లు, సిబ్బందిని ఆపి తనిఖీ చేసి, వారి గుర్తింపు కార్డులను పరిశీలించిన తర్వాతనే కేంద్రాల్లోకి అనుమతించాలన్నారు. కౌంటింగ్ కేంద్రం లోపలికి ప్రవేశించే ద్వారం దగ్గర మరోసారి క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, కౌంటింగ్ కేంద్రాల్లో నిబంధనలకు విరుద్ధంగా కవ్వింపు చర్యలకు, ఘర్షణలకు ఎవరైనా పాల్పడితే వెంటనే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని సూ చించారు. రాజకీయ పార్టీల అభ్యర్థులకు, ఏజెంట్లకు, ఉద్యోగస్తులకు పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేశామన్నారు. కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా, పక్కాగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు గావించామన్నారు ప్రశాంత వాతావరణంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. లెక్కింపు అనంతరం విజయోత్సవ ర్యాలీలు, బాణా సంచా సామాగ్రిని వినియోగించి పౌర జీవనానికి శాంతిభద్రతలకు విఘాతం కలిగించరాదని ఆయన స్పష్టం చేశారు. ఈ అంశాలను గమనించి ప్రజలు సహరించాలన్నారు.

అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు

ప్రజాశక్తి-మామిడికుదురు, కపిలేశ్వరపురం

ఎన్నికల ఫలితాల సందర్భంగా సెక్షన్ 144, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్, ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున నగరం స్టేషన్ పరిధిలో 18 గ్రామాల్లో నలుగురు లేదా అంతకంటే ఎక్కువమంది ఒకచోట గుమికూడి ఉండరాదని నగరం ఎస్ఐ సురేశ్ హెచ్చరించారు బాణసంచా, బైక్ ర్యాలీలు, మోటార్ సైకిల్ సైలెన్సర్లు తీసి నడపడం వంటివి చేయకూడదన్నారు. ఎన్నికల్లో గెలిచిన, ఓడిన వారిని కించపరిచే లేదా వారి మనోభావాలను దెబ్బతీసే విధంగా అభ్యంతర పోస్టులను సోషల్ మీడియాలో పెట్టరాదన్నారు. ప్రజలందరూ గమనించి జాగ్రత్తగా ఉండాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. యువత ఇటువంటి కేసుల్లో ఇరుక్కుని భవిష్యత్తును పాడు చేసుకోవద్దని సూచించారు.

ఎన్నికల కౌంటింగ్ రోజున ఫలితాలకు సంబంధించి అభ్యర్థుల తీర్పు వెల్లడి కానున్న నేపథ్యంలో అల్లర్లు సృష్టించే వారిపై కఠిన చర్యలు తప్పవని కపిలేశ్వరపురం మండలం అంగర ఎస్ఐ అందే పరదేశి హెచ్చరించారు. మండల కేంద్రమైన కపిలేశ్వరపురంలో సోమవారం అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులతో ఆయన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోటార్ సైకిల్ సైలెన్సర్ తొలగించి డ్రైవింగ్, బాణాసంచా కాల్చడం, సోషల్ మీడియాలో కవ్వింపు చర్యలకు పాల్పడడం, వంటి అసాంఘిక చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అనుమతులు లేకుండా ర్యాలీలు, సమావేశాలు, డ్రోన్ కెమెరాలతో చిత్రీకరిస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు.

కపిలేశ్వరపురంలో ప్రజలతో మాట్లాడుతున్న ఎస్ఐ పరదేశి

నేరాలు ఘోరాలు

అక్రమ మద్యంతో విక్రేత అరెస్ట్

ప్రజాశక్తి - ఆలమూరు

అక్రమ మద్యంతో ఒక విక్రేతను అరెస్ట్ చేసి, పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. ఎస్ఐ ఎల్.శ్రీను నాయక్ తెలిపిన వివరాల ప్రకారం ఆలమూరు శివారు కొత్తూరు సెంటర్లో ఎటువంటి లైసెన్స్ లేకుండా మద్యం ఎక్కువ ధరకు అమ్ముతున్నట్లు విశ్వసనీయ సమాచారం అందిందన్నారు. ఈ మేరకు స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ నాయుడు, సిబ్బందితో కలసి ఎస్ఐ శ్రీను నాయక్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ దాడిలో గుత్తుల వెంకటరమణను అరెస్ట్ చేసి, అతని వద్ద ఉన్న 40 మద్యం క్వాటర్ బాటిళ్లను స్వాధీనపరచుకొని సీజ్ చేశామన్నారు. కేసు నమోదు చేసి, ఎస్ఐ దర్యాప్తు చేపట్టారు.

నేడు దుకాణాలు బంద్

ప్రజాశక్తి - పిఠాపురం

కౌంటింగ్ నేపథ్యంలో నియోజవర్గంలోని పిఠాపురం, గొల్లప్రోలు, యు.కొత్తపల్లి మండలాల్లో దుకాణాలన్నీ మూసివేస్తున్నట్లు చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ పిఠాపురం అధ్యక్షులు పి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. శాంతిభద్రతల విఘాతం కలగకుండా ఉండేందుకు దుకాణాలు మూసివేస్తున్నామని వెల్లడించారు.

5న నీలమ్మతల్లి జాతర మహోత్సవం

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోటలోని నీలమ్మతల్లి ఆలయంలో ఈనెల 5వ తేదీ బుధవారం జాతర మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ యూత్ నాయకులు తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ ఈ ఆలయానికి 130 ఏళ్ల చరిత్ర ఉందన్నారు. ప్రతి ఏడాది జూన్ మాసంలో ఈ ఉత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ ఉత్సవంలో పెద్ద సంఖ్యలో యాత్రికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

144 సెక్షన్ అమలు

ప్రజాశక్తి - రౌతులపూడి

కౌంటింగ్ నేపథ్యంలో మండలంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎస్ఐ అబ్దుల్ నబీ సోమవారం తెలిపారు. ఈనెల ఆరో తేదీ వరకు ర్యాలీలు, రోడ్ షోలకు అనుమతి లేదన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

గ్రామాల్లో జోరుగా పందేలు

ప్రజాశక్తి - పెరవలి

కౌంటింగ్ దగ్గరపడటంతో మండలంలో బెట్టింగులు జోరందుకున్నాయి. వైసిపి, కూటమి అభ్యర్థులు గెలుపోటములపై కోసు పందేలు నడుస్తున్నాయి. సామాన్యుని నుంచి భూస్వామి వరకూ ఈ పందేలను కడుతున్నారు. పందేలు రూ.లక్షల్లో సాగుతున్నాయి. అభ్యర్థుల గెలుపోటములపైనే కాకుండా ఆధిక్యతపైనా బెట్టింగులు నడుస్తున్నాయి. కొన్ని చోట్ల పోస్టల్ బ్యాలెట్ ఓట్లపైనా పందేలు కట్టినట్టు సమాచారం.

సామర్లకోటలో రెండు పికెట్లు, 4 మొబైల్ బృందాలు

ప్రజాశక్తి - సామర్లకోట

సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా సామర్లకోట పట్టణంలో 4వ తేదీ మంగళవారం సుమారు 50 మంది సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు నిర్వహిస్తున్నట్టు స్థానిక సిఐ సురేష్ చెప్పారు. సోమవారం రాత్రి ఆయన మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు సందర్భంగా 144 సెక్షన్ అమలులో ఉన్నట్టు చెప్పారు. ఆ నేపథ్యంలో పట్టణంలో రాజకీయ పార్టీల మధ్య ఎలాంటి అల్లర్లు చోటు చేసుకోకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. పట్టణంలో రెండు పికెట్‌లు, నాలుగు మొబైల్ బృందాలు, ఒక క్యూఆర్‌పి బృందం అందుబాటులో ఉంచామన్నారు. ఉదయం ఓట్ల లెక్కింపు ప్రారంభమైన తరువాత అవసరాన్ని గుర్తించి ప్రత్యేక పికెట్‌లో ఏర్పాటు చేస్తామని చెప్పారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సామర్లకోట పట్టణంతోపాటు గ్రామాల్లోనూ శాంతిభద్రతల పరిరక్షణకు నాలుగు మొబైల్ బృందాలు పెట్రోలింగ్ నిర్వ హిస్తాయని తెలిపారు. క్యూఆర్‌పి బృందం అందుబాటులో ఉంచామని, అత్యవసర పరిస్థితుల్లో విని యోగిస్తామని వివరించారు. 144 సెక్షన్‌ను పూర్తి స్థాయిలో అమలు చేస్తామని, ప్రజలు, పార్టీల నాయకులు, అభిమానులు గుంపులుగా ఉండకుండా ప్రశాంతా వాతావరణంలో ఓట్ల లెక్కింపు కార్యక్రమానికి సహకరించాలని, ఎంఎల్ఎగా ఎవరు గెలిచినా వైషమ్యాలకు పోకుండా సంయమనాన్ని పాటించాలని సూచించారు. లెక్కింపు అనంతరం ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు నిర్వహించ రాదన్నారు. నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

గురువుకు గణిత చదరంతో శుభాకాంక్షలు

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ మీడియా మేనేజర్ తోటకూర గంగాధర్ కుమారుడు భారత బాల భూషణ్ అవార్డు గ్రహీత తోటకూర విఎస్ఎస్.సాయివంశీ తన గురువు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సాయిరామకృష్ణకు గణిత చదరాలు రూపొందించి గురుభక్తిని చాటుకున్నాడు. ఈ సందర్భంగా సాయి వంశీ మాట్లాడుతూ తనకు లెక్కలపై గల మక్కువను

444	501	512	507
511	508	443	502
505	510	503	446
504	445	506	509

పెదనాన్నకు తెలుపగా గణితంలో మెళకువలు నేర్పి మాయా చదరాలు తయారు చేయడం, గణితంలో అవధానం చేయు విధానం నేర్పి తనకు బాల గణితావధానిగా అవకాశం కల్పించి ప్రోత్సహించారని అన్నారు. భారత్ భూషణ్ అవార్డు రావడానికి ఈ అవధాన ప్రక్రియ కారణమన్నారు. అందుకే తన గురువు సాయిరామకృష్ణకు తనకు ఇష్టమైన గణిత చదరం ద్వారా శుభాకాంక్షలు తెలియజేసినట్లు తెలిపారు.

యానాం వార్తలు

ఓరుగామిలో శిక్షణ

ప్రజాశక్తి - యానాం

కాగితాలకు సృజన జోడించి, కత్తెరతో వివిధ ఆకృతులను తయారు చేయడమే ఓరుగామి అని క్రాఫ్ట్ ఓరుగామి విష య నిపుణురాలు బి.చిట్టి తల్లి అన్నారు. స్థానిక మదర్ థెరిస్సా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బాలల వేసవి వినోద కేంద్రం నిర్వహించే కార్యక్రమాలలో సోమవారం ఆమె పాల్గొని మాట్లాడారు. బడి పిల్లలకు ఓరుగామి గురించి వివరించారు. అనంతరం కాగితాలతో టోపీలు, పక్షులు, పడవలు, పువ్వులు మొదలగు వివిధ ఆకృతులు తయారుచేసి విద్యార్థుల చేత ప్రదర్శింంచారు. విద్యార్థులను ఉద్దేశించి ఉపాధ్యాయిని ఓలేటి దుర్గా మహాలక్ష్మి మాట్లాడారు. చిట్టితల్లిని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు కెవివి.సత్యనారాయణ, సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గాప్రసాద్, టి.శ్రీనివాస్ సత్కరించారు.

నేడు పుదుచ్చేరి పార్లమెంట్‌కి ఓట్ల లెక్కింపు

ప్రజాశక్తి - యానాం

లెక్కింపు కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

పుదుచ్చేరి ఏకైక పార్లమెంటు స్థానానికి ఏప్రిల్ 19 జరిగిన ఎన్నికలకు సంబంధించి మంగళవారం ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరగనుంది. రెండు ప్రధానమైన పార్టీల మధ్య పోటీ నెలకొంది. ఎన్‌డిఎ అభ్యర్థిగా హోంమంత్రి నమశ్శివయం పోటీ చేయగా, ఇండియా కూటమి అభ్యర్థిగా వైదిలింగం పోటీ చేశారు. యానాంలో ఓట్ల లెక్కింపు కోసం డాక్టర్ ఎస్ఆర్‌కె ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ఏర్పాట్లు చేశారు. మంగళవారం ఉదయం 7 గంటలకు స్ట్రాంగ్ రూమ్‌లో ఉన్న పోస్టల్ బ్యాలెట్ పెట్టెలు, ఇవిఎంలను పార్టీ ప్రతినిధుల సమక్షంలో తీసి, లెక్కింపు కేంద్రానికి తరలిస్తారు. పోస్టల్ ఓట్ల లెక్కింపు ఉదయం 8 గంటలకు, 8.30నుంచి ఇవిఎంలలోని ఓట్ల లెక్కింపు ప్రారంభించనున్నారు. లెక్కింపు కేంద్రంలో 10 టేబుల్స్ ఏర్పాటు చేశామని, మూడు విడతల్లో 30 పోలింగ్ బూతులు, నాలుగో విడతలో మిగిలిన మూడు బూతుల ఓట్ల లెక్కింపు పూర్తి చేస్తామని లెక్కింపు పరిశీలకుడు రాకేష్ కుష్ రె, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి మునిస్వామి తెలిపారు. సోమవారం ఉదయం లెక్కింపు కేంద్రాన్ని ఇరువురు పరిశీలించారు. లెక్కింపు సమయంలో నియమ నిబంధనలు పాటించి, ప్రక్రియ సక్రమంగా జరిగేందుకు సహకరించాలని మునిస్వామి కోరారు.

నూకరాజుకు అభినందనలు

ప్రజాశక్తి - రౌతులపూడి

ఎస్‌పి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకుంటున్న నూకరాజు

రౌతులపూడి పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న అప్పికొండ నూకరాజు ఎన్నికల సమయంలో సమర్థవంతంగా పనిచేసిన సందర్భంగా జిల్లా ఎస్‌పి సతీష్ ఆదివారం ప్రశంస పత్రంతోపాటు, నగదు ప్రోత్సాహకాన్ని అందించారు. నూకరాజును ఎస్ఐ అబ్దుల్ నబి, తోటి సిబ్బంది అభినందించారు.

హుండీల ద్వారా రూ.14,86,286 ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

ఆదాయాన్ని లెక్కిస్తున్న సిబ్బంది

మండలంలోని కాండ్రకోట గ్రామంలోని నూకాలమ్మ ఆలయ హుండీలను సోమవారం లెక్కించగా రూ.14,86,286 ఆదాయం సమకూరిందని ఆలయ కార్యనిర్వ హణాధికారి తలాటం వెంకట సూర్యనారాయణ తెలిపారు. జాతర సందర్భంగా 37 రోజులకు సంబంధించిన ఈ హుండీలను దేవాదాయ ధర్మాదాయ శాఖ నియమించిన తనిఖీదారు వాడ్రేవు సురేష్‌కుమార్ పర్యవేక్షణలో హుండీలను తెరిచి ఆదాయం లెక్కింపు జరిపారన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం మహారాణి సత్రం కార్యనిర్వహణాధికారి కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్, ఆలయ ఛైర్మన్ గవరసాన వీరస్వామి, కమిటీ సభ్యులు, సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో కనీస వసతులేవీ..?

- రోడ్లు, డ్రైన్లు, తాగునీరు లేక ఇక్కట్లు

ప్రజాశక్తి-రామచంద్రపురం

జగనన్న కాలనీలో కనీస వసతులు లేక కాలనీవాసులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. కె.గంగవరం మండలంలోని దంగేరు గ్రామంలో, తామరపల్లి గ్రామంలో నేటికీ కనీస వసతులు లేకపోవడంతో కాలనీవాసులు ఇబ్బందులకు గురవుతున్నారు. దంగేరు గ్రామంలో సుమారు 200 ఇళ్లు, తామరపల్లిలో సుమారు 120 ఇళ్ల నిర్మాణాలు మొదలయ్యాయి. నాలుగేళ్లుగా అనేక ఇళ్లు అసంపూర్తిగా నిలిచిపోయాయి. ఇళ్ల నిర్మాణానికి వెళ్లేందుకు కనీసం రోడ్లు లేకపోవడంతో పలుచోట్ల జగనన్న కాలనీలో ఇళ్లు నిర్మించుకునేందుకు మెటీరియల్ తరలించేందుకు నిర్మాణదారులు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఇప్పటికే కాలనీలో రోడ్లతో పాటు, డ్రైన్లు లేకపోవడం, మంచినీటి సౌకర్యం లేకపోవడంతో కాలనీలో నివాసం ఉండే ప్రజలు అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నారు. ముఖ్యంగా వర్షాలు వస్తే పరిస్థితి మరింత దారుణంగా ఉంటోందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. రోడ్లు లేకపోవడంతో వర్షం నీరు ఎక్కడికక్కడ నిలిచిపోతోందని, డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ఇంట్లో వాడకం నీరు, వర్షం నీరు ఎటు వెళ్లే పరిస్థితి లేదని వాపోతున్నారు. ఇక కాలనీలో మంచినీటి సౌకర్యం లేకపోవడంతో అక్కడక్కడికి వెళ్లి మంచినీరు తెచ్చుకోవాల్సి వస్తుందని కాలనీవాసులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి జగనన్న కాలనీలో రోడ్లు, డ్రైనేజీలు, మంచినీరు వంటి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, మిగిలిన గృహాలు వేగవంతంగా నిర్మించేందుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

తామరపల్లిలో జగనన్న కాలనీ రోడ్డు దుస్థితి

దంగేరులో అసంపూర్తిగా నిలిచిపోయిన ఇళ్లు

CHANGE OF NAME

I **MANDAPALLI PETHURU** S/o of **MANDAPALLI ADAM**, Resident of D.No. 16-23-47/1B, Water Tank site, Balavenkata nagar, Dairy Form Center, Kakinada Urban, Kakinada District, A.P, India. I have changed My Name from **MANDAPALLI PETURU** (Old Name) to **MANDAPALLI PETHURU** (New Name). Hence I am being called as **MANDAPALLI PETHURU** As per Affidavit dated 03-05-2024 for all Purpose

దావా సమన్లు

మహారాజశ్రీ రామచంద్రపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

O.S. No. 327/2023

Between:

రాయుడు రామకృష్ణ చౌదరి ...వాది

మరియు

కొవ్వూరి హరినాథ్‌రెడ్డి & అనదర్...ప్రతివాద్లు

టూ: 2వ ప్రతివాది

పులగం వెంకటలక్ష్మి, W/o. ధర్మారెడ్డి, D/o.(లేటు) వెంకటరెడ్డి, వయస్సు 44 సం॥లు, గృహిణి, R/o. డో.నెం. 3-16/2, వెదురుపాక గ్రామం, రాయవరం మండలం, అనపర్తి JCJC.

పై నెంబరు దావాలో శ్రీ కోర్టువారు మీకు ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీ హాజరు నిమిత్తం **ది. 18-06-2024 తేదీన పై కోర్టు నందు ఉదయం 10 గంటలకు** మీరు స్వయంగా గానీ, మీ ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు అయ్యి తమ ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల శ్రీ కోర్టువారికి తెలియపరుచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం)

కముజు సూర్యనారాయణ

అడ్వకేట్
రామచంద్రపురం.

రామచంద్రపురం
ది.03-6-2024

జోరుగా తాటి ముంజుల వినియోగం

సీజన్ చివర దశతో మరింత గిరాకీ

ప్రజాశక్తి-గోపాలపురం

పల్లెటూరు నుండి టౌన్ వరకు తాటి ముంజులు తెలియని వారంటూ ఎవరూ ఉండరు. తాటి ముంజులు తినేందుకు జనాలు ఎంతో ఆసక్తి కనబరుస్తున్నారు. ప్రస్తుతం తాటి ముంజల సీజన్ నడుస్తుంది. వేసవిలో మాత్రమే దొరికే తాటి ముంజలకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉంటుంది. ఎండాకాలంలో ఇవి శరీరానికి ఎంతో మేలు చేస్తాయని వైద్యులు పెద్దలు చెబుతున్నారు. వేసవిలో మామిడి పండ్లతో తాటి ముంజలు దొరుకుతాయి. వేసవికాలంలో తగిన పనులు లేకపోవడంతో నోరూరించే తాటి ముంజలు ప్రజలకు అందుబాటులో పెడుతూ జీవన ఉపాధి పొందుతున్నామని కార్మికులు తెలిపారు. ఎంతో ఆసక్తిగా ఇష్టంగా తింటున్నారని తాటి ముంజులు తినడం ద్వారా శరీరంలో ఉన్న వేడి తగ్గుతుందని, శరీరానికి వెంటనే శక్తి వస్తుందని ప్రజలు తెలుపుతున్నారు. వేసవి సెలవులు కావడంతో పట్టణాల్లో చదువుకొనే యువత, ఇతర ప్రాంతాలలో ఉద్యోగాలు చేసేవారు సైతం తాటి ముంజల కొరకు పొలాల బాట పడుతున్నారు. కూలి ఇచ్చి తాటికాయలు చెట్టు నుండి దింపించి ఎంతో ఆసక్తిగా తింటున్నారు. పలువురు పొలాల మీద ఉన్న చెట్ల నుండి తాటికాయలు తెచ్చి జీవనోపాధి పొందుతున్నారు. డజను ముంజులు 50 రూపాయలు ధరకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. మూడు తాటి ముంజలు తిన్నట్లయితే ఒక కొబ్బరి బొండం తగినంత ఫలితం ఉంటుందని తెలిపారు. లేత తాటి ముంజలు 80 శాతానికి పైగా నీరే ఉంటుందని తెలిపారు. వీటిలో విటమిన్లు ఖనిజ లవణాలు పుష్కలంగా ఉంటాయి. బరువును అదుపులో ఉంచుకోవాలనుకునే వారికి తాటి ముంజలు చక్కని ఫలితాన్ని ఇస్తున్నాయని అంటున్నారు. ప్రస్తుతం ఎక్కడ చూసిన కల్తీతో కూడిన ఆహారం, పండ్లు, విషపూరిత మందులు పిచికారీ చేస్తున్నారని అన్నారు. ఎటువంటి మందులు కొట్టకుండా స్వచ్ఛమైనవి దొరికేది ఏదైనా ఉన్నవి అంటే అవి తాటి చెట్టు నుండి లభించేవి మాత్రమే అని అంటున్నారు. ఆరోగ్యమైనవి వాటిలో అందులో ఒకటి తాటి ముంజులే అని అంటున్నారు. మార్చి నెల నుండి మే నెల చివరివరకు అందుబాటులో ఉంటాయని అంటున్నారు. తాడి చెట్టు ఎంతో ప్రాముఖ్యత ఉందని తెలిపారు. మొదట తాడిచెట్టు నుండి తాటికాయలు ప్రారంభంలో కల్లుగీత కార్మికులు కల్లు సేకరిస్తారని తెలిపారు. తరతరాల నుండి తాటికల్లుకు ఎంతో డిమాండ్ ఉందని తాటికల్లు తెలియని వారంటూ ఎవరూ ఉండరని అంటున్నారు. తాటి చెట్ల నుంచి తాటి కాయల ద్వారా ముంజులు సేకరిస్తారని తెలిపారు. తరువాత తాటికాయలు పక్వానికి వచ్చి తయారీ అయిన తర్వాత తాటి పండ్లు పడతాయని వాటిని ఎంతో ఇష్టంగా తింటారు. తాటి పండులో నుండి రొట్టెలు, తాటి తాండ్ర అనేక రకాలు తినుబండారాలు చేస్తారని తెలిపారు. టెంకలు పాతిపెట్టిన అవి మొలకలు వచ్చి తేగలు తయారవుతాయని ఇలా తాడిచెట్టు నుండి ఎన్నో రకాలుగా మానవజాతికి ఆరోగ్యకరమైన ఆహార పదార్థాల్ని అందిస్తున్నాయని అంటున్నారు. ప్రస్తుతం తాటి ముంజల సీజన్ నడుస్తుందని అవి చివరి దశలో ఉండడం చేత మరింత గిరాకీ పెరిగిందని తెలిపారు. వీటిని ఐస్ ఆపిల్స్ ఇంకా పిలుస్తారని అన్నారు. తాటి చెట్టు నుండి లభించే కల్లు, తాటికాయలు, తాటి ముంజులు, తాటి పండులు, తేగలు లభించే అన్ని రకాల వాటిలో అనేక ఖనిజలవణాలు విటమిన్లు, పీచు పదార్థాలు సమద్ధిగా ఉంటాయని ఇవి మానవ శరీరానికి రోగ నిరోధక శక్తిని పెంచేందుకు దోహదం చేస్తూ అన్నారు. పొట్ట సమస్యలకు తాటి ముంజలు ఎంతో ప్రభావంతంగా పనిచేస్తాయని పొట్టను చల్లపరచడంలో చాలా మేలు చేస్తుందని అన్నారు. ఇది జీర్ణ ఎంజైములను పెంచడం ద్వారా ఏసిడిటీ సమస్యను దూరం చేయడంలో సహాయపడుతుందని తెలిపారు. తాటి ముంజలు శరీరంలోని చక్కెర, ఖనిజాల ప్రమాణాలను సమతుల్యం చేస్తాయని, పొటాషియం సమద్ధిగా ఉంటుందని తెలిపారు. తాటి ముంజలు తినడం వలన చెడు కొలెస్ట్రాల్ పోయి మంచి కొలెస్ట్రాల వత్తి చెందుతాయని. క్యాన్సర్ వచ్చే అవకాశాలు కూడా తగ్గుతాయని తెలిపారు. శరీరంలోని హానికర వ్యర్థ పదార్థాలను తొలగించడం అద్భుతంగా పనిచేస్తాయని తెలిపారు. అందుచేత తాటి చెట్టు నుండి లభించే అన్ని రకాలవి తినాలని తెలిపారు.

తాటి చెట్లు కనుమరుగయ్యే దుస్థితి

తాటి చెట్లు పొలాలలో మధ్యన, పొలాల సరిహద్దులో రైతులు కట్టవగా పెంచే వారిని తెలిపారు. అయితే నేడు వాటి ఆవశ్యకత తెలియని వారు తాటి కట్టలో ఉన్న తాటి చెట్లను తొలగించి సిమెంటు స్తంభాలు వేసి ఫినిషింగ్‌లు ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. రాబోవు తరంలో చాలామందికి తాడి చెట్లు కనుమరుగవుతున్నాయని అని అన్నారు. తాడి చెట్లను నమ్ముకుని ఎంతోమంది కల్లుగీత కార్మికులు, ఉన్నారని నేడు రైతులు చెట్లను విచ్చలవిడిగా తొలగించేస్తున్నారని తెలిపారు. ఇటుక బట్టీలు, ఫ్యాక్టరీలు, టొబాకో బ్యారన్ వారు తాటి చెట్లను తొలగించి తరలిస్తున్నారని తెలిపారు. గతంలో తాటి చెట్లకు ఎంతో డిమాండ్ ఉండేదని తాటాకు ఇళ్లకు తాటి ఆకులతో ఇంటికి కుట్టేవారని, తాటి చెట్టు వాసాలు ఇళ్ల నిర్మాణాలలో వాడేవారని తెలిపారు. నేడు ఇంటి నిర్మాణంలో ఐరన్‌తో పాటు స్లాబ్ నిర్మాణాలు, తాటాకులు బదులు కూలింగ్ రేకులు వాడడంతో తాటి చెట్లకు మరింత ఆదరణ తగ్గడంతో రైతులు తాటి చెట్లను తొలగించేస్తున్నారని తెలిపారు. ఎంతో ప్రాముఖ్యత కలిగిన తాటి చెట్లను, ఎన్నో పోషక ఔషధాలను కలిగివున్న తాటి చెట్లను అంతరించిపోకుండా కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నేటి జనులు, పెద్దలు, వైద్యులు తెలుపుతున్నారు.

సీతానగరంలో ఫ్యామిలీ ఫిజీషియన్

ప్రజాశక్తి - సీతానగరం

సోమవారం సీతానగరం పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ ఎన్.రాజు ఆధ్వర్యంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన ఫ్యామిలీ ఫిజీషియన్‌లో 356 మందికి వైద్య పరీక్షలు చేశారు. అనంతరం అవసరమైన మేరకు వివిధ రకాల రోగులకుఉచితంగా మందులు అందించారు. డాక్టర్ రాజు మాట్లాడుతూ వాతావరణ మార్పులు కారణంగా వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. ప్రజలంతా పరిశుభ్రమైన నీరు తాగాలన్నారు. వేడిమి, ఉక్కపోతల నేపథ్యంలో శరీరం డీ హైడ్రేషన్ బారిన పడకుండా చూసుకోవాలన్నారు. నీరసించిపోకుండా ఒఆర్ఎస్ ద్రావణం తాగాలన్నారు. తక్షణ వైద్య అవసరాలకు దగ్గరలో ఉన్న వైద్య సిబ్బందిని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి స్వరూప, ఎఎన్ఎంలు సలీమా, మున్నీషా, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

E.P. 75/2018

O.S. 588/2017

Between:

Kanuri Lakshmi Tulasi, W/o. Srinivasa Rao, Hindu, aged 36 years, Rajamahendravaram ...DHr

AND

Ponaganti Hemasri, W/o. Durga Govindaraju, Hindu, aged 24 years, D.No. 50-6-8, 4th Street, Nehru Nagar, Rajamahendravaram. ...JDr

పై నెంబరు E.P. గ్రంథంలో యిస్తీఆరు షెడ్యూలు దాఖలా JDr కి చెందిన ఆస్తిని **ది. 20-6-2024వ తేదీన పై కోర్టులో శ్రీ కోర్టు వారు ఉదయం 10.30 ని॥లకు** లగాయతు వేలం వేయుదురు. సదరు వేలంలో పాల్గొనదలచినవారు సెంట్రల్ నజారత్ వారిని గాని, డిహెచ్ఆర్ న్యాయవాది గారిని గాని సంప్రదించి వివరములు తెలుసుకొనవచ్చును.

వేలం కాబడు ఆస్తి వివరములు

East Godavari District, Rajanagaram Sub Registry, Narendrapuram Gram Panchayat, Narendrapuram Village, Zerioty land in R.S. No. 520/5 in full extent of Ac. 0.28 cents of land R.S. No. 5204 in full extent of Ac. 0.49 cents of land, R.S. No. 520/3 in full extent of Ac. 0.92 cents on the southern side Ac. 0.06 cents of land, R.S. No. 520/6, 521/2 and others land merged comprising a tital extent of Ac. 10.64 cents and the same was approved by Narendrapuram Gram Panchayat vide P.R. No. 10/2010, at 23-02-2010 plan Plot Nos. 193 & 194 extent of 282 sq.yards of vacant site in it plot No. 193 an extent of 141 sq.yards of vacant site within the following boundaries.

EAST: 33.0 ft wide layout road -28.0
SOUTH: Plot No.194 site - 45.4
WEST: Plot No. 195 site - 28.0
NORTH: Plot No. 192 site - 45.4

Within the following boundaries an extent of 141 sq.yards = 117.89 of vacant site with all its easementary rights etc.,

DHR విలువ: రూ. 1,41,400/-
అమీనా విలువ: రూ. 1,69,200/-
మార్కెట్ విలువ: రూ. 1,48,050/-
JDr విలువ : ఇవ్వలేదు

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

కె.జగదీష్‌కుమార్

డిహెచ్ఆర్ తరపు అడ్వకేట్, డో.నెం. 12-3-32/1ఎ
నారాయణ స్కూలు ప్రక్కన, ఆర్యాపురం
రాజమండ్రి రాజమండ్రి, తూ॥గో॥జిల్లా
03-6-24 సెల్: 9440670329

బెట్టింగ్‌లతో చితుకుతున్న కుటుంబాలు

ప్రజాశక్తి -మామిడికుదురు, రామచంద్రపురం

సార్వత్రిక ఎన్నికల్లో గెలుపోటములు ఎలా ఉన్నా పొలిటికల్ బెట్టింగ్‌లతో పలు కుటుంబాలు చిన్నా భిన్నమవుతున్నాయి. గెలుపు ఎవరిదైనా పందెం రాయుళ్లు రోడ్లు పాలు కానున్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన 2024 సార్వత్రిక ఎన్నికలు వేలాది కోట్ల రూపాయల ఖర్చు చేశారు ఓటుకు రూ.1500 నుంచియ రూ.2000 ముట్ట జెప్పారు. అభ్యర్థులు ఖర్చుతో పాటుగా బెట్టింగుల్లో రూ.లక్షలు, కోట్లు ఒడ్డారు రాష్ట్రంలో నాలుగో విడతలో ఎన్నికలు జరిగాయి. దీంతో 56 రోజుల సుదీర్ఘ సమయం తర్వాత కౌంటింగ్ ఉండటంతో పందెం రాయుళ్ల తమదైన శైలిలో ప్రజల్లో ఉండే ఉద్వేగాన్ని రెచ్చగొట్టి రూ.కోట్లలో పందేలు కట్టారు. పందెం తీసుకొచ్చిన వారికి రెండు శాతం కమీషన్ ఇవ్వడంతో ఆయా ప్రధాన పార్టీల సానుభూతిపరులను రెచ్చగొట్టి ఈ కమీషన్ ఏజెంట్లు ముగ్గులోకి దింపారు.

భారీగా జరిగిన కోసు పందాలు

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పిఠాపురం నియోజకవర్గం నుంచి నసేన అధినేత పవన్ కళ్యాణ్ పోటీ చేయడంతో ఎక్కువగా ఒకటి రెండు అనగా 50 వేలకు లక్ష 30 వేలకు లక్ష 40 వేలకు లక్ష మెజారిటీ 50 వేలని 40 వేల అని ఇలా అనేక రకాలుగా రావులపాలెం రామచంద్రపురం ప్రాంతాల్లో ఎకరానికి రెండు ఎకరాల భూమి ఎకరానికి మూడు ఎకరాలు భూమి ఇలా రకరకాల పందాలు జోరుగా సాగాయి. గోదావరి జిల్లాలో జనసేన ప్రభావం అధికంగా ఉండటంతో బిజెపి, టిడిపి జనసేన కూటమి విజయం సాధిస్తుందని నమ్మకంతో ఈ కూటంపై కోసుపందాలు భారీగా జరిగాయి

అగ్నికి ఆజ్యం పోసిన ఎగ్జిట్ పోల్స్

వైసిపి గెలుస్తుందని కొన్ని సర్వేలు కూటమి గెలుస్తుందని కొన్ని సర్వేలు ఎగ్జిట్ పోల్స్ రావడంతో ఒకటో తేదీ రాత్రి నుండి భారీగా బెట్టింగ్లు జరగడం గమనార్హం. ఈ ఎగ్జిట్ పోల్స్ వెనుక బెట్టింగ్ రాయుళ్ల ఉన్నారని కొందరు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఎవరో ఒకరు గెలవడం, ఒకరు ఓడిపోవడం పరిపాటి.

రామచంద్రపురం సామాన్య ఓటరు ఎవరెవరికి పట్టం కట్టారు అనేది. మంగళవారం సాయంత్రానికి బహిర్గతం కానుంది. ఏప్రిల్ నుంచి మొదలైన ఎన్నికల పర్వం మండుటెండలో వేసవిని సైతం లెక్కచేయకుండా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కొనసాగించారు. నానినేషన్ల ప్రక్రియకు రెండు, మూడు, కోట్లు రూపాయలు ఖర్చు పెట్టిన నాయకులు, అప్పటి నుంచి ఎన్నికలు పూర్తయ్యే వరకూ ఖర్చుకు వెనుకాడకుండా కోట్ల రూపాయల ఖర్చు చేశారు. చివరిలో మద్యం, ఓట్లకు నోట్లు సుమారు ఒక్కొక్క అభ్యర్థి 40 కోట్ల రూపాయలు ఖర్చు చేశారని అంచనా. ఇక అప్పటి నుండి మే 13 పోలింగ్ ప్రక్రియ ముగిసి ఓటర్లు ఏమి తీర్పు ఇచ్చారు. ఎవరికి పట్టం కట్టారు. ఏ పార్టీ కి అధికారం కట్టబెడతారు అనే ఉత్కంఠ నేటితో ముగియనుంది. ఈ 20 రోజులు పందాల రాయుళ్ల జోరుగా పందేలు కాశారు. పది వేలు నుండి కోట్ల రూపాయల చేతులు మారాయి.మరో వైపు పంట పొలాలు పందెం కాశారు.మంగళవారం వెలువడే ఫలితాలు అభ్యర్థులు భవిష్యత్, పార్టీల మనుగడ, నిర్దేశించనున్నాయి. పందేలరాయుళ్ల సరదాలు తీర్చ నున్నాయాయి. అసలు ఓటరు నాడి ఎవరికి అంతుచిక్కని ప్రశ్నగా మిగిలింది. పార్టీల అంచనాలు, ఎగ్జిట్ పోల్ ఫలితాలు అన్నిటికీ నేడు ఓటరు తీర్పు సమాధానం చెబుతుంది. అనడం లో సందేహం లేదు.

నోటీసు

మహారాజశ్రీ రామచంద్రపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

I.A. 886/2023 in O.S. 327/2023

Between:

రాయుడు రామకృష్ణ చౌదరి ...వాది / పిటీషనర్

మరియు

కొవ్వూరి హరినాథ్‌రెడ్డి & అనదర్ ...ప్రతివాద్లు / రెస్పాండెంట్లు

టూ: 2వ రెస్పాండెంట్ :

పులగం వెంకటలక్ష్మి, W/o. ధర్మారెడ్డి, D/o.(లేటు) వెంకటరెడ్డి, వయస్సు 44 సం॥లు, గృహిణి, R/o. డో.నెం. 3-16/2, వెదురుపాక గ్రామం, రాయవరం మండలం, అనపర్తి JCJC.

పై నెంబరు I.A. 886/2023లో శ్రీ కోర్టువారు మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీ హాజరు నిమిత్తం **ది. 18-06-2024 తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయంగా గానీ, మీ ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు అయ్యి తమ ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల శ్రీ కోర్టువారికి తెలియపరుచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం)

కముజు సూర్యనారాయణ

అడ్వకేట్
రామచంద్రపురం.

రామచంద్రపురం
ది.03-6-2024

ప్రకటన

మహారాజశ్రీ కొవ్వూరు

Principal Civil Judge (Senior Division) వారి కోర్టులో

EP No. : 64 / 2019

OS No. : 288/2011

DHR : ఉదయగిరి రవి కుమార్, తండ్రి : పద్మనాభం, వయస్సు : 45 సం॥లు, పు॥, హిందూ, బిజినెస్, నివాసం : డి.నెం.3-11-10, నిడదవోలు టౌన్ & మండలం, ప॥గో॥ జిల్లా. **KVR. SCJC.**

JDRS : 1. కోయి సుబ్బారావు, తండ్రి : రామారావు, వయస్సు : 58 సం.లు, పు॥, హిందూ, లారీ డ్రైవర్, నివాసం : డి.నెం. 2-7/1-14ఎ, 5వ వార్డు, చింతచెట్టు వీధి చివర, సంజీవయ్యనగర్, నిడదవోలు టౌన్, & మండలం, ప॥గో॥ జిల్లా. **KVR. SCJC.**

2. కోయి పుష్పావతి @ సూర్య నాగ పుష్పావతి, భర్త : కోయి సుబ్బారావు, వయస్సు: 55 సం॥లు, స్త్రీ, హిందూ, గృహిణి, నివాసం : డి.నెం. 2-7/1-14ఎ, 5వ వార్డు, చింతచెట్టు వీధి చివర, సంజీవయ్యనగర్, నిడదవోలు టౌన్, & మండలం, ప॥గో॥ జిల్లా. **KVR. SCJC.**

వేలం ప్రకటన

వేలం తేది : 20-06-2024

పై నంబరు గ్రంధములో డిక్రీ బాకీ వసూలు నిమిత్తం JDRS తాలూకు యీ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని ది.20-06-2024 వ తేదీన ఉదయం 10-30లు లగాయతు శ్రీకోర్టు వారిచే వేలం జరుపబడును. కావలసినవారు వేలంలో పాల్గొని పాడుకొనవచ్చును. వేలం షరతులు DHR తరుపు Advocate గారి ఆఫీసు యందు గాని, శ్రీకోర్టు వారి నజారత్ యందుగాని తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు

ప॥గో॥జిల్లా (ప్రస్తుతం తూ॥గో॥జిల్లా), నిడదవోలు మండలం, నిడదవోలు సబురిజిస్ట్రారులో చేరిన నిడదవోలు మున్సిపల్ Limits నిడదవోలు పట్టణంలో జెడిఆర్ తాలూకు సంపూర్ణ స్వాధీనహక్కు భుక్తములు గల RS No. 828/3రు లో 120 చ॥గ॥ల స్థలం. అందలి Door No. 2-7/1-14A (Old Door No. 2-7-35) రు గల RCC Building నకు **హద్దులు: తూర్పు** : 42'-6" యినపకుర్తి వెంకట్రావు గారి Compound Wall మరియు యిల్లు, **దక్షిణం:** 25'-0" మున్సిపల్ రోడ్, **పడమర** : 42'-6" భావన శీతారామయ్య గారి యిల్లు, **ఉత్తరం** : 26"-0" అ॥ కాటం సత్యవతి వగైరాల స్థలం.

యీ హద్దుల మధ్య 120 చ॥గ॥లు స్థలంన్నూ, యిందలి D.No. 2-7/1-14A (Old D.No.2-7-35)రు గల RCC Building అందలి Electrical Service Connection మరియు Other Fittings సహా.

E.C. దాఖలా లావాదేవీలు ఏమీయూ లేవు.

DHR Value : రూ.1,80,000/-
Amin Value : రూ.16,00,000/-
S.R.O. Value : రూ.20,20,000/-

యాగంటి చలపతి రావు, B.Com., B.L., కొవ్వూరు
DHR తరపు అడ్వకేట్, సెల్ : 94404 80154